



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, మే 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



హైదరాబాద్: గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు

మిగతా 2లో

**గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం**

**తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి**

జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాలు అందజేసిన రేవంత్

ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందంటూ నిలదీత

నీళ్లు నాగరికతను నేర్పుతాయి.. తెలంగాణ ప్రజలకు ఉద్యమాన్ని నేర్పాయని వ్యాఖ్య

నీటిపారుదల శాఖలో కొత్త ఏఈలు సహా 423 మందికి నియామక పత్రాలు అందజేత

**రేపట్నుంచి కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు**

'ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. దానికి మీరే ప్రతినిధులు'

# కొనుగోలు కేంద్రాల్లో రైతులు చనిపోతున్నా పట్టించుకోరా?

ధాన్యపు రాశుల వద్ద రైతుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే

యాసంగి సీజన్‌లో 40 లక్షల టన్నుల ధాన్యం కూడా కొనలేదు: హరీశ్‌రావు

ధాన్యపు రాశులు గాలికి.. అందాల రాశుల చుట్టూ ముఖ్యమంత్రి

బీఆర్ఎస్ పార్టీలో నాయకత్వ సమస్య లేదని స్పష్టీకరణ



హైదరాబాద్: దేశ సరిహద్దుల్లో సైనికుల తరహాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ పంటను అమ్ముకునేందుకు యుద్ధం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అందాల పోటీలపై సమీక్షలు చేస్తున్న

మిగతా 2లో

# కాంగ్రెస్ సర్కారుకు సిగ్గు లేదా?

కాంగ్రెస్ సర్కార్‌పై వరుస పోరాటాలు

అందాల భామలు వస్తున్నరని పేదల గుడిసెలు కూలుస్తరా?

వారి జీవితాలను భయంకర బుల్డోజర్ల కింద నలిపివేస్తరా?

బుల్డోజర్ కంపెనీలతో ప్రభుత్వానికి రహస్య ఒప్పందం ఉన్నదా?

జవాబివ్వు రాహుల్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వరంగల్ సభతో ఆ పార్టీ అంతానికి ఆరంభం మొదలైంది

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో



# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!

మే 27న కేరళను తాకే అవకాశం

మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం

న్యూఢిల్లీ: నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు

మిగతా 2లో

# చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి

చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు

పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన

న్యూఢిల్లీ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని

మిగతా 2లో





# డాలస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలు

జూన్ 1న రజతోత్సవ సభలకు కేటీఆర్‌కు ఆహ్వానం

సభ పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్: అమెరికాలోని డాలస్ నగరంలో జూన్ 1న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో.. డాలస్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాల పోస్టర్‌ను బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ

మిగతా 2లో

# బిజెపి వాళ్లకు మెదడు మోకాళ్లలో ఉంది

ప్రభాకర్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని, విలీనం ఖాయమంటూ బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. బీజేపీ వాళ్లకు మెదడు మోకాళ్ళలో ఉందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ వాళ్ళ బుద్ధిలో మార్పు రావడం లేదన్నారు. అబద్ధాలు ప్రచారం చేయడంలో బీజేపీ వాళ్ళు దిట్ట అంటూ మండిపడ్డారు. నియంతలకు అబద్దాల మీద బాగా ప్రేమ ఉంటుందన్నారు. బీజేపీ వాళ్ళు చాలా జోక్‌గా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ ఎందుకు విలీనం అవుతుందని ప్రశ్నించారు. ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

మిగతా 2లో

# వరంగల్‌లో అందాల అతివల సందడి

## సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు



వరంగల్: మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఓ రాజకీయ పార్టీ భావోద్వేగాన్ని వాడుకుంది**

'నీళ్లు నాగరికతను నేర్పుతాయి. తెలంగాణ ప్రజలకు నీళ్లు ఉద్యమాన్ని నేర్పాయి. నీళ్ల కోసం పరితపించి పోరాడాం. అంతటి ప్రాధాన్యత గల నీటిపారుదల శాఖలో పనిచేయడం ఉద్యోగం కాదు. భావోద్వేగం. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది నీళ్లు, నిధులు నియామకాలు. ఈ మూడింటితో కూడిన భావోద్వేగాన్ని ఓ రాజకీయ పార్టీ వాడుకుని పదేళ్లు అధికారంలో కొనసాగింది. పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞంలో భాగంగా ప్రారంభమై పెండింగ్‌లో ఉన్న ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. పాలమూరు-రంగారెడ్డి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్, దుమ్ముగూడెం, సీతారామ ప్రాజెక్టులు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఈ రూ.2 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి? 10 ఏళు నియామకాలు జరగలేదు. మేం ఇప్పటివరకు నీటి పారుదల శాఖలో 1,161 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. లష్కర్లుగా మరో 2 వేల మందిని నియమించాం. మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత సాగునీటి పారుదలకే..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆ మూడుచోట్లా కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు**

'సాగునీటి ప్రాజెక్టులు ఎలా కట్టాలో.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య మొదలు సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలో నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్ కట్టిన ఇంజనీర్లు చూపించారు. 2009లో వచ్చిన వరదలకు శ్రీశైలం ప్రాజెక్టు కొట్టుకుపోతుందేమోనని భయపడ్డా. కానీ ఆ కట్టడానికి ఏం కాలేదు. ఒక ప్రాజెక్టు ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు. హెలీకాప్టర్‌లో వెళ్తూ కిందకు చూపించి మూడు బరాజ్‌లు కట్టించారు. 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది.

**ఎవరి పని వారు చేయాలి**

ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి. ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలి. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే. అలా చేసిన వాళ్లు ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఎదురుకాబోతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలడానికి అధికారులే బాధ్యులన్నట్టుగా నివేదికలు వస్తున్నాయి. మీరు కట్టే ప్రాజెక్టులు భావితరాలకు ఉపయోగపడతాయి. 30 ఏళ్లు కష్టపడితే తప్ప అసిస్టెంట్ ఇంజనీర్.. ఇంజనీర్ ఇన్ చీఫ్ కాలేరని గుర్తుంచుకోవాలి. కుప్పకూలిన ప్రాజెక్టు కాళేశ్వరంను ఇంజనీర్లుగా ఉద్యోగాలు పొందిన వారు సందర్శించాలి..' అని రేవంత్ చెప్పారు.

**'సీతారామ' కూడా లోపభూయిష్టంగానే ఉంది**

'సీతారామ ప్రాజెక్టు కూడా లోపభూయిష్టంగానే ఉంది. 45 కిలోమీటర్ల అతి పొడవైన టన్నెల్ ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ 75 శాతం ఎప్పుడో పూర్తయితే పదేళ్లలో 10 కిలోమీటర్ల పనులు పూర్తి చేయలేదు. 3.36 లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును పదేళ్లు పట్టించుకోకపోతే మళ్లీ మేం అధికారంలోకి వచ్చిన తరువాత పనులు ప్రారంభించాం. అయితే పదేళ్లు పనులు జరగక సొరంగం కుప్పకూలి 8 మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఏటా 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యం: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలో సాగునీటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతి ఏటా 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. నీటిపారుదల శాఖలో తొలిసారిగా ఉద్యోగ ఖాళీలన్నింటినీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిధుల కొరత వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..**

'సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి. తెలంగాణకు అతిపెద్ద సెంటిమెంట్ నీళ్లు. నిధుల కొరత వచ్చినా, ఏదోరకంగా పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తాం. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు. త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తాం' అని సీఎం అన్నారు.

**రేపట్నుంచి కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు**

సరస్వతీ నది పుష్కరాలకు సమయం ఆసన్నమైంది. రేపటి నుంచి తెలంగాణలోని కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరి-ప్రాణహిత సంగమ ప్రాంతంలో పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. రేపు(గురువారం) పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పుష్కరాలు ఈనెల 26వ తేదీ వరకూ జరుగనున్నాయి.

**పుష్కరాల వేళ..**

సరిగ్గా పుష్కరాల వేళ, అడుగంటిన నది.. మళ్లీ ప్రవాహ స్థాయికి చేరుకుంది. దీంతో పుష్కరాల్లో భక్తుల స్నానాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పదన్న భయాందోళనలు దూరమయ్యాయి. గోదావరి-ప్రాణహిత నదులు సంగమించే చోట అంతర్వాహినిగా ఉందని భక్తులు విశ్వసించే సరస్వతి నదికి ఈనెల 15 నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుష్కరాలు నిర్వహించే కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరి-ప్రాణహిత సంగమ ప్రాంతంలో గత నెలలోనే నీళ్లు పూర్తిగా అడుగంటాయి. పుష్కరాలకు నెల ముందు నుంచి నీటి సమస్య బాగా పెరుగుతూ వచ్చింది. దీంతో పుష్కరాల నాటికి నీళ్లు మరీ తగ్గి భక్తులు పుణ్య స్నానాలు చేయలేని దుస్థితి ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. ఇదే విషయాన్ని దేవాదాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. దీంతో మంత్రి శ్రీధర్ బాబు స్పందించి, నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయటం తప్ప ప్రత్యామ్నాయం లేదన్న అభిప్రాయం వ్యక్తం కావటంతో, ఆమేరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను అప్పట్లో ఆదేశించారు. ఇలాంటి పరిస్థితిలో ఏం చేయాలన్న విషయంలో ప్రభుత్వం తల పట్టుకున్న తరుణంలో అకాల వానలు ఆదుకున్నాయి. ప్రాణహిత బేసిన్ అయిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఇటీవల అకాల వర్షాలు భారీగా కురిశాయి. దీంతో ఒక్కసారిగా ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగింది. నెల రోజుల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం కాళేశ్వరం దేవాలయం వద్ద నదిలో నీటి మట్టం ఏకంగా 30 సెం.మీ. మేర పెరిగింది.

**'ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం..'**

నీళ్లు మన నాగరికత అని, దాని కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈరోజు(బుధవారం) జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. 'నీళ్లు మన నాగరికత.. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టింది. నీళ్ల కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాధించి పెట్టింది. ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులు. భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి. రూ. 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?, మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలి. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుంది. అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నాం. ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశాం. అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ. అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారు గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు. కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమే. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు. 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది. ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి.. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి. ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలి. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే. గత ప్రభుత్వ హయాంలో లోపభూయిష్ట నిర్మాణాలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎప్పుడు ఏది కూలుతుందో తెలియని పరిస్థితి. ఎవరి నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీ పూర్తి కాలేదో అందరికీ తెలుసు. తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళ్లు. నీళు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు. త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

మొదటి పేజీ తరువాయి

ఉంటాయనుకోవచ్చు. మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి. అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది. ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. IMD అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉండటమే మేలు. మొత్తంగా ఈ సంవత్సరం అధిక వేడిని తెచ్చే ఎల్‌నినో పరిస్థితులు లేవు. పైగా అంటార్కిటికా.. అనుకూల పరిస్థితులు కల్పించింది. అందువల్ల ఈసారి న్యూట్రల్ ENSO పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి కారణంగా ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉందాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలకు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు.

# కాంగ్రెస్ సర్కారుకు సిగ్గు లేదా?

హైదరాబాద్: ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంతమొందించే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చేందుకు ప్రజలను మోసం చేస్తూ ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కిందని, ఆ పార్టీ ద్రోహాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో మంగళవారం రాత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం షురూ అయిందన్నారు. ఇప్పుడైనా, ఎప్పుడైనా రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు బీఆర్ఎస్సేనని, సభ తర్వాత ప్రజల్లోనూ, కార్యకర్తల్లోనూ ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం ఈ సభ ద్వారా కలిగిందని కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సర కాలంలోనే ప్రజల్లో ఇంత వ్యతి రేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని



చెప్పారు. అనుభవలేమి, మోసం, అత్యాశ, అందినకాడికి దోచుకోవడం అనే లక్షణాలు పుష్కలంగా ఉన్న రేవంత్ సర్కార్‌తో తెలంగాణ అభివృద్ధి రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందన్నారు. ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకతకు అనుగుణంగా ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను రూపొందించుకోవాలని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలు చేస్తుందన్నారు. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యం, అకాల వర్షాల తో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ ఉండబోతుందని తెలిపారు. ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండ గట్టాలని పిలుపునిచ్చారు.

**తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద బహిరంగసభ**

రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీసభగా ఎల్కతుర్తి రజతోత్సువ సభ నిలిచిపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విజుయానికి కారణమైన ప్రతీ కార్యకర్త, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీ ప్రణాళిక, క్రమశిక్షణ, ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న అంతులేని అభిమానానికి ఎల్కతుర్తి సభనే నిదర్శనమన్నారు. ఈ బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజుకీయాల దిశ మారిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందుర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. పార్టీ 25 సంవత్సరాల సంబురాన్ని వరంగల్ గడ్డపై నిర్వహించే అవకాశం తమకు ఇచ్చినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విషయాల్లో తమకు దిశానిర్దేశం చేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సభ నిర్వహణలో భాగమైన నేతలతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు.

## మొదటి పేజీ తరువాయి

### కొనుగోలు కేంద్రాల్లో రైతులు చనిపోతున్నా పట్టించుకోరా?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల కష్టాలు తీర్చేయిదుకు సమయం దొరకడం లేదని విమర్శించారు. ధాన్యపు రాశులను గాలికి వదిలి.. సీఎం రేవంత్ అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మంగుళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. లక్షుల టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మగ్గుతున్నా.. సీఎం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు, కమాయిడ్ కంట్రోల్ సెంటర్‌కు పరిమితమవుతూ సచివాలయం ముఖం కూడా చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతుల మరణాలకు సీఎందే బాధ్యత**

కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడటంతో రైతులు పిట్టల్లా రాలిపోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యపు రాశుల సాక్షిగా కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరుగుతున్న ఈ మరణాలకు సీఎం రేవంత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. 'వానకాలంలో రైతుబంధు సాయం ఎగవేసిన ప్రభుత్వం.. యాసంగిలో మూడు ఎకరాలకు మించిన రైతులకు ఇవ్వనే లేదు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మరణించిన రైతు కుటుంబాలకు పరిహారం అందడం లేదు. పాకిస్తాన్‌ను నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ.. రేవంత్ రెడ్డిని నమ్మి ఎవరూ అప్పు ఇవ్వడం లేదు. ప్రతిపక్షం మీద బురద చల్లే తొందరలో సీఎం తాను తీసుకున్న గోతిలో తానే పడిపోయారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదు'అని ఎద్దేవా చేశారు. తాము రైతుల సమస్యల గురించి మాట్లాడితే మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అందజేసిన వివరాల ప్రకారమే రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.4 వేల కోట్లు చెల్లించాలని, సన్న వడ్లకు చెల్లించాల్సిన బోనస్ రూ.767 కోట్లలో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి ఒప్పుకున్నారని తెలిపారు. చనిపోయిన రైతులకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**రైతులకు రూ.4 వేల కోట్ల బకాయి**

ప్రస్తుత యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. 40 లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనలేదని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు 48 గంటల్లో వడ్ల కొనుగోలు డబ్బులు ఇస్తామని చెప్పినా.. నేటికీ రూ.4 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. సన్న ధాన్యానికి రూ.512 కోట్ల బోనస్ కూడా విడుదల చేయలేదని చెప్పారు. రైతుల పక్షాన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, కాలేరు వెంకటేశ్, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్, డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు.

### బిజెపి వాళ్లకు మెదడు మోకాళ్లలో ఉంది

ఎవరి వర్గం. ఈటెల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎవరి వర్గం నువ్వు. ఈటలను కేసీఆర్ పక్కకు పెట్టినప్పుడు కూడా ఇన్ని మాటలు మాట్లాడలేదు. జూన్ 2 లేదా డిసెంబర్‌లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాకపోతే బీజేపీ పార్టీని రాష్ట్రంలో నిషేధిస్తారా..అని సవాల్ విసిరారు. మాతో పోరాటం మీకు చేత కావడం లేదా'అంటూ ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే అని ఆరోపించారు. ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ గతంలో ఇలాగే కారు కూతలు కూశారని.. అప్పుడు ఏమైందో ఆయనకు తెలుసన్నారు. ఈ టర్మ్ కాదు వచ్చే టర్మ్ కూడా రేవంత్ రెడ్డి మళ్ళీ సీఎం అవుతారని బీజేపీ వాళ్లకు క్లారిటీ ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ కలవదని... ఈ మాటే రాహుల్ గాంధీ చెప్పారని స్పష్టం చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి చీకటి రాజకీయ ఒప్పందం ఉందని ఆరోపించారు. ఆంధ్రాలో బీజేపీకి వైసీపీ, టీ-డీపీ, జనసేన బీ టీ-మ్స్ అని అన్నారు. కమలం కాడకు గులాబీ పువ్వుతో అంటు- కట్టారంటూ వ్యాఖ్యలు చేశారు. 'కొడకా అని మిమ్మల్ని అంటే ఊరుకుంటారా' అంటూ అద్దంకి దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### డాలస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలు

కోఆర్డినేటర్ మహేశ్ బిగాల, ఎమ్మెల్యే కే సంజయ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ బిడ్డలు రాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలకు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తన పదేండ్ల పాలనలో అనేక అద్భుతాలు సాధించి చూపారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. వరంగల్‌లోని ఎలతుర్తిలో జరిగిన రజతోత్సవ బహిరంగ సభ కనీవినీ ఎరుగని రీతిలో ఎంతో అద్భుతంగా జరిగిందని గుర్తుచేశారు. ఎన్ఆర్ఐలుగా ఉండి ప్రపంచ వ్యాప్తంగా బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలు జరిపేందుకు ముందుకు రావడం చాలా మంచి పరిణామమని అభినందించారు.





## హెల్మెట్ ఒక వస్తువు కాదు... ప్రాణాలను కాపాడే ఆయుధం ... ఏసీపి శంకర్ రాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ .. టిటిఐ బేగంపేట్ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని టాటా ఏఐజి ఇన్సూరెన్స్ సిబ్బందితో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ దేవిస్, రాహుల్ హెగ్డే డి.సి.పి. ట్రాఫిక్-1 ఆదేశాల మేరకు బుధవారం, నార్త్ జోన్ ఏసిపి జి.శంకర్ రాజు, బేగంపేట టి టి ఐ నాగుల అశోక్ అమీర్పేట్ లోని టాటా ఏఐజి ఇన్సూరెన్స్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల గురించి సమాచారం అందించారు. నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుందని తెలిపారు. అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దాని వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించడం వలన వారి యొక్క కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు ఇది చట్టరీత్యా నేరం. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని చెప్పారు. వాహనాలు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా నడపరాదు అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది సిబ్బంది మరియు డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎ. గోపాల్ రావు, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ బాబు మరియు బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్ మరియు కృష్ణ పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 14 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన పద్మశాలి నిరుపేద యువతి సామల భులక్ష్మి కీ శే, భూ లక్ష్మణ్ కూతురి వివాహానికి పద్మశాలి యువజన సంఘం సభ్యులు 5116/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్ నేత, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సతీష్, సింగని సతీష్, సహాయ కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్ మరియు హనుమాన్ వాడ పెద్దలు సిరిపురం రఘు, సామల్ల సత్యనారాయణ సామల్ల రాజేశం పాల్గొన్నారు.




## ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి - సీఐటియు నేత మల్లేశ్

మిర్యాలగూడ మే 14:- (వార్త మిర్రర్)

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. బుధవారం రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాదని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. 20న సమ్మెలో భాగంగా సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.

# సీబీఎస్సీ ఫలితాల్లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ హవా





సికింద్రాబాద్, వార్త మిర్రర్.. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ గండిపేట్ విద్యార్థులు 2024%-%25 విద్యా సంవత్సరం సీబీఎస్సీ బోర్డు పరీక్షలలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. ఈ బ్యాచ్ పాఠశాల మొట్టమొదటి గ్రేడ్-12 బ్యాచ్ కావడంతో యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత రేటు, 79.7 శాతం సగటు స్కోరుతో అధిక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పారు. 10వ తరగతి విద్యార్థులు కూడా పాఠశాల విద్యాపరమైన అత్యుత్తమ సంప్రదాయాన్ని కొనసాగించారు. 100 శాతం ఉత్తీర్ణత, 85.4 శాతం అత్యుత్తమ సగటును సాధించడంతో విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు గర్వపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హేమ మాడభూషి ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణను ఆమె అభినందించారు. 12వ తరగతి టాపర్లలో స్నేహ కుమారి (96 శాతం), దివిజత్ సోమాని (95శాతం), ఎం. భగవి రెడ్డి (94శాతం) ఉన్నారు. 10వ తరగతిలో టాపర్లుగా దొంగిశరపు రిషబ్ (98.2శాతం), కీర్తి కుప్ప (97.6శాతం), గౌరీ కుమారి (97శాతం) నిలిచారు. పాఠశాల ఛైర్మన్ మల్కా కొమరయ్య విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. వారి విజయాన్ని కేంద్రీకృత కృషి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అచంచలమైన మద్దతును అభినందించారు.

# మా కూతురి పెళ్లికి కుటుంబ సమేతంగా రండి!

### బంధుమిత్రులకు శుభలేఖలు అందించిన రాసాల వెంకటేష్ సాగర్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో 21- 05- 2025 నాడు రాసాల వెంకటేష్ సాగర్ - అలివేలు వారి పెండ్లిలో బంధుమిత్రు లు పాల్గొని తన కూతురు ను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను బంధువులకు మిత్రులకు అందజేశారు అదేవిధంగా భారతీయం చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ సాగర్, నేచర్ నివాస్ డెవలపర్స్ సి.ఎండి, నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ను కలిసి పెండ్లి పత్రికను అందించి ఆహ్వానించారు. అలాగే తన మిత్రులు తండా నరసింహ గౌడ్, నర్రా మధుసూదన్ రెడ్డి, సూరపల్లి సత్యనారాయణ, వీరమల్ల శ్రీనివాస్, తల్లెట్ల నర్సింగ్ సాగర్, మిత్రులకు కలిసి శుభలేఖలను అందించారు రాసాల వెంకటేష్ సాగర్

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపు ప్రారంభం

### సమ్మర్ వాలీబాల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి లినూకల వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ, మే 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎన్విఆర్ యూత్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి నేతృత్వంలో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభించారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, ఇతర ఆటలకు సమ్మర్ క్యాంపులో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. వేసవికాలంలో విద్యార్థులకు ఉత్సాహవంతులైన యువకులకు వివిధ క్రీడలపై ఉచిత శిక్షణ ఇచ్చేందుకు బిఎల్ఆర్ బ్రదర్స్ తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శిక్షణ ద్వారా క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి వస్తుందన్నారు. సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు ఉచిత శిక్షణ పొందేందుకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు పిల్లలకు పండ్లు, పౌష్టికాహారాం అంద చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మేడ మహేందర్రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎల్.రవి నాయక్, పిడి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్, సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అడోత్ అశోక్, శిక్షకులు నాగరాజు, గడగోజు అశోక్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, వెంకన్న, జగన్నాయక్ , వడ్డే రాజు, జోహార్నాయక్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## సీతమ్మ దాహం తీర్చడం కోసం. .శ్రీరాముడు తొవ్విన భావి సీతమ్మ తీర్థంగా ప్రఖ్యాతి చెందింది -ఈ నీటిని తాగితే చెడులను తొలగించి అదృష్టాన్ని ప్రసాదిస్తుంది అన్న నమ్మకం.! పందుల యాదగిరి గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తమిళనాడులోని రామేశ్వరంలో సీత తీర్థం బావిని దర్శించుకుని, ఆ నీటిని తాగిన తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా పందుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రావణ సంహారం తర్వాత సీతా సమేతంగా అయోధ్యకు వెళ్లే ముందు శ్రీరాముడు జపాలి తీర్థంలో కొంతకాలం విడిది చేసినట్లు ఆ సమయంలో చుట్టూ సముద్రమున్న తాగేందుకు నీరు లేక సీత కోసం భావి తవ్వి సీతకు దాహం తీర్చాడని చరిత్ర చెబుతుంది తెలిపారు ఈ ప్రదేశాన్ని సందర్శించడానికి ప్రతి సంవత్సరం దేశ నలుమూలల నుండి భక్తులు పవిత్ర జలంలో స్నానం చేయటానికి వస్తారని ఈ నీటిలో స్నానం చేయడం తాగడం నిజంగా ఉత్తేజాన్నిస్తుందని, చెడులను తొలగిస్తుందని, అదృష్టాన్ని ప్రసాదిస్తుందని ఇక్కడ వారు చెప్తారు అన్నారు



## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 14:( వార్తమిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు సోదరుడు లోడే రాజు వివాహ వేడుక ఎంబాయి గ్రామానికి చెందిన మనీషా తో హైదరాబాదు యం. ఈ.రెడ్డి గార్డెన్ లో జరిగింది. ఇట్టి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి నరేష్ గౌడ్, పొలగోని వెంకటేశం, మహమ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 14:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలోని చెందిన భూపని సంజీవ- చేన్నమ్మ దంపతుల కుమారుడు మల్లేష్- అర్చన( పూజ) నూతన దంపతుల వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన లికాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సుర్వి దయాకర్ గౌడ్, భూపని బలరాం, నరసింహ, ఈసం శివకుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల కడలి లో సర్కస్ కళాకారుల జీవితాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 14

సర్కస్‌లో పనిచేసే వారి జీవితం చాలా కష్టమైనది. వారు రోడ్డు మీద నివసిస్తూ, తరచుగా ప్రయాణాలు చేస్తూ ఉంటారు, ఇది వారి కుటుంబాలకు సమయం కేటాయించకుండా, వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేస్తుంది. వీరు తరచుగా కఠినమైన వాతావరణంలో పని చేయవలసి వస్తుంది, దీనివల్ల శారీరక మరియు మానసిక ఒత్తిడి కూడా ఉంటుంది. ప్రయాణాలుజిసర్కస్ కంపెనీలు తరచుగా నగరాల మధ్య ప్రయాణాలు చేస్తూ ఉంటాయి, దీనివల్ల సర్కస్ సిబ్బందికి ఒక స్థిరమైన నివాసం ఉండదు. వారి కుటుంబాలు మరియు స్నేహితులతో సమయం గడపడం కష్టమవుతుంది. కష్టమైన పనిసర్కస్‌లో పనిచేసే వారు చాలా కఠినమైన పని చేస్తారు, దీనికి చాలా శ్రమ మరియు సమయం అవసరం. వారు తరచుగా ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తారు, దీనివల్ల గాయాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులుసర్కస్ సిబ్బంది తరచుగా తక్కువ జీతం పొందుతారు. దీనివల్ల వారు తమ కుటుంబాలను పోషించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. నిరంతర ఒత్తిడిసర్కస్‌లో పనిచేసే వారు నిరంతరం ఒత్తిడికి గురవుతారు. ఇది వారి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జంతు హింసజంతువుల హింసను ఉపయోగించే సర్కస్‌లు చాలా మంది ప్రజలచే వ్యతిరేకించబడతాయి. సర్కస్‌లో పనిచేసే వారికి ఈ వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రమాదాలుజిసర్కస్‌లో పనిచేసే వారు తరచుగా ప్రమాదాలకు గురవుతారు. ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. విశ్రాంతి లేకపోవడంసర్కస్ సిబ్బందికి విశ్రాంతి తీసుకోవడం చాలా కష్టం. వారు తరచుగా నిరంతరం పని చేస్తూ ఉంటారు, దీనివల్ల వారు అలసటకు గురవుతారు. సర్కస్‌లో పనిచేసే వారి జీవితం చాలా కష్టమైనది. వారు తమ కుటుంబాలు, స్నేహితులకు సమయం కేటాయించలేరు మరియు వారు చాలా కఠినమైన పని



చేస్తారు. దీనివల్ల వారు శారీరక మరియు మానసిక ఒత్తిడికి గురవుతారు. సర్కస్ కంపెనీలు వారి సిబ్బందిని గౌరవించకుండా, వారికి తగిన జీతం ఇవ్వకుండా, కఠినమైన పరిస్థితులలో పని చేయమని బలవంతం చేస్తాయి.తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి

# ఉన్నన్ని రోజులు సంతోషంగా ఉంటే అదే ఐశ్వర్యం

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 14:( వార్త మిర్రర్ )

ఐస్క్రీమ్ తిన్నా కరిగిపోద్ది, తినకపోయినా కరిగిపోద్దిజీవితం కూడా అంతేఏంజాయ్ చేసి నా కరిగిపోద్ది, చేయకపోయినా కరిగిపోద్దితర్వాత నరకం, స్వర్గం అంటారా ఉన్నాయో, లేవో కూడా ఎవడికి తెలియదు, నువ్వు మళ్ళీ పుడతావో లేదో కూడా తెలియదు. తాగినోడు ఎదవ కాదు, తాగలేనోడు మహానుభావుడు కాదు.పోని తాగలేనోడు నూరేళ్ళు బ్రతుకుతాడా అంటే, ఆ గ్యారంటీ లేదు.ఎవడిపాయింట్ ఆఫ్ వ్యూ వాడిది, ఎవడి జీవితం వాడిది. ఫైనల్ గా చెప్పదేంటంటే...టైం టు టైం తినండి, పడుకొండి, ఎక్కువ ఆలోచించకండి, ఆరోగ్యాలు జాగ్రత్తఎక్కడ పోతుందో అని లాకర్లలో భయంతో దాచుకునే సంపద ఐశ్వర్యమాలేక ఎప్పుడు మనతోనే ఉంటుంది అనే ధైర్యం ఐశ్వర్యమాఐశ్వర్యం అంటే నోట్ల కట్టలు, లాకర్స్ లోని తులాల బంగారాలు కాదుఇంటి గడపలలో ఆడపిల్ల గజ్జల చప్పుడు ఐశ్వర్యంఇంటికిరాగానే చిరునవ్వు తో ఎదురొచ్చే భార్య ఐశ్వర్యంఎంత ఎదిగినా, నాన్న తిట్టే తిట్లు ఐశ్వర్యంఅమ్మ చేతి భోజనం ఐశ్వర్యం. భార్య చూసే ఓర చూపు ఐశ్వర్యంపచ్చటి చెట్టు, పంటపొలాలు ఐశ్వర్యంవెచ్చటి సూర్యుడు ఐశ్వర్యంపౌర్ణమి నాడు జాబిల్లి ఐశ్వర్యంమనచుట్టూ ఉన్న పంచ భూతాలు ఐశ్వర్యంపాల బుగ్గల చిన్నారి చిరునవ్వు ఐశ్వర్యం ప్రకృతి అందం ఐశ్వర్యంపెదాలు పండించే నవ్వు ఐశ్వర్యంఅవసరంలో ఆదరించే ప్రాణస్నేహితుడు ఐశ్వర్యం బుద్ధికలిగిన బిడ్డలు ఐశ్వర్యంబిడ్డలకొచ్చే చదువు ఐశ్వర్యంభగవంతుడిచ్చిన ఆరోగ్యం ఐశ్వర్యం చాలామందికన్నా ఉన్నతంగా ఉన్నామనుకునే తృప్తి ఐశ్వర్యం పరులకు సాయంచేసే మనసు మన ఐశ్వర్యంఐశ్వర్యంఅంటే చేతులు లేక్కేట్టే కాసులు కాదు. కళ్ళు చూపెట్టే ప్రపంచం ఐశ్వర్యం మనసు పొందే సంతోషం ఐశ్వర్యం





# వారసత్వపు ఆస్తులపై కుమార్తెలకు హక్కు నిల్.. ప్రత్యేక పరిస్థితులు ఇవే.

ప్రస్తుత రోజుల్లో కుటుంబాల్లో ఆస్తి వివాదాలు సర్వసాధారణంగా మారాయి. సోదరుల మధ్య, తల్లిదండ్రులు, పిల్లల మధ్య, ఆడ బిడ్డల మధ్య కూడా ఆస్తి వివాదాలు తలెత్తుతూ ఉంటాయి. ముఖ్యంగా కుమార్తెలకు ఆస్తి వాటాపై ఎప్పటి నుంచో గొడవలు ఉంటూ ఉంటాయి. అయితే వారసత్వ ఆస్తిపై కుమార్తెలకు హక్కులు ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆ ఆస్తులపై కుమార్తెలకు హక్కులు ఉండవని నిపుణులు చెబుతున్నారు. హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 ప్రకారం కుమార్తెలకు వారి తండ్రి ఆస్తిలో సమాన హక్కులను కల్పించింది. అయితే ఈ హక్కు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది. తండ్రి తన సొంత సంపాదనతో ఆస్తిని కొనుగోలు చేస్తే దానిపై అతనికి పూర్తి హక్కులు ఉంటాయి. అతను ఆస్తిని అమ్మినా, బహుమతిగా ఇచ్చినా, లేదా తన వీలునామాలో ఎవరికైనా ఇచ్చినా, నిర్ణయం పూర్తిగా అతనిదే. అది పూర్వీకుల ఆస్తి కాకపోతే కుమార్తెలకు ఆటోమేటిక్ చట్టపరమైన హక్కు ఉండదు. అయితే తండ్రి తన వీలునామాలో కుమార్తె గురించి పేర్కొంటే ఆమె ఆస్తికి అర్హులు అవుతుంది.2005 కి ముందు విభజనపూర్వీకుల ఆస్తిని 2005 కి ముందు చట్టబద్ధంగా విభజించి రిజిస్టర్ చేస్తే, కుమార్తెలు దానిపై హక్కులు పొందలేరు. కోర్టులు అలాంటి మునుపటి విభజనలను చెల్లుబాటు అయ్యేవిగా సమర్థించాయి. అయితే విభజన అసమానంగా ఉంటే దానిని కోర్టులో సవాలు చేయవచ్చుబహుమతిగా ఇచ్చిన ఆస్తిపూర్వీకులు ఆస్తిని ఎవరికైనా బహుమతిగా ఇచ్చి, ఆ గిఫ్ట్ డీడ్ చట్టబద్ధంగా చెల్లుబాటు అయితే కుమార్తెలకు ఆ ఆస్తిపై హక్కు ఉండదు. చట్టబద్ధంగా ఇచ్చిన అలాంటి బహుమతులను చట్టం రద్దు చేయదు. హక్కు విడుదలకుమార్తె డబ్బు లేదా ఇతర ప్రయోజనాల కోసం ఆస్తిలో తన వాటాను స్వచ్ఛందంగా వదులుకునే ఒప్పందంపై సంతకం చేస్తే ఉదాహరణకు, ఆమె తన హక్కును కోల్పోతుంది. అయితే ఒప్పందం ఒత్తిడి లేదా మోసంతో సంతకం చేస్తే ఆమె దానిని కోర్టులో సవాలు చేయవచ్చు. వీలునామా నుంచి మినహాయింపుతండ్రి చెల్లుబాటు అయ్యే వీలునామాను రూపొందించి తన కుమార్తెను ఆస్తిని వారసత్వంగా పొందకుండా స్పష్టంగా మినహాయిస్తే ఆమెకు వాటా లభించదు. చట్టం వీలునామాకు ప్రాధాన్యత ఇస్తుంది. అయితే బలవంతం లేదా మోసంతో వీలునామాను రూపొందిస్తే ఆమె దానిని చట్టపరంగా సవాలు చేయవచ్చు. ట్రస్ట్‌కు ఆస్తి బదిలీ ఆస్తిని ట్రస్ట్‌కు బదిలీ చేసినా లేదా చట్టబద్ధంగా వేరొకరికి బదిలీ చేసినా కుమార్తెలకు దానిని వారసత్వంగా పొందే హక్కు ఉండదు. ట్రస్ట్‌లో ఉన్న ఆస్తులు చట్టం ప్రకారం రకిస్తారు.




# పాన్ నెంబర్ అర్థం తెలుసా..? పాన్ నెంబర్ వెనుక ప్రధాన రహస్యమిదే..!

పాన్ కార్డు అనేది దేశంలోని పౌరులకు ఆదాయపు పన్ను శాఖ అందించే ప్రత్యేక గుర్తింపు కార్డుఉ. పన్ను చెల్లింపుదారునికి పాన్ అనేది ఒక ముఖ్యమైన పత్రంగా ఉంటుంది.ముఖ్యంగా బ్యాంకు అకౌంట్ కావాలంటే పాన్ కార్డు అనేది తప్పని సరి చేశారు. ఈ నేపథ్యంలో అసలు పాన్ నెంబర్‌లోని అర్థం ఏంటి? అనేది చాలా మందికి తెలియదు. కాబట్టి పాన్ నెంబర్ అర్థాన్ని వివరంగా ఓ సారి తెలుసుకుందాం. పాన్ నెంబర్ అర్థం తెలుసా..? పాన్ నెంబర్ వెనుక ప్రధాన రహస్యమిదే..!పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు, సాధారణ పౌరులు ఆస్తిని కొనుగోలు చేసినప్పుడు, అధిక-విలువ లావాదేవీలు చేసినప్పుడు, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు మొదలైన వాటిలో పెట్టుబడులు పెట్టినప్పుడు పాన్ కార్డు తప్పనిసరి అవసరంగా మారుతుంది. అయితే మనలో చాలా మందికి ఇప్పటికీ పాన్ కార్డు నెంబర్ గురించి తెలియదు.పాన్ అనేది అన్ని ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలను అనుసంధానించే ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఇది భారత పౌరులతో పాటు కంపెనీలు, ఇతర సంస్థలకు జారీ చేసే 10 అక్షరాల ఆల్ఫాన్యూమరిక్ గుర్తింపు సంఖ్య. ఈ నేపథ్యంలో పాన్ కార్డులోని నెంబర్‌కు ప్రత్యేక అర్థం ఉందని చాలా మందికి తెలియదు. కాబట్టి పాన్ కార్డు గురించి మరిన్ని వివరాలను చూద్దాం. పాన్ నంబర్ అర్థం పాన్ నిర్మాణం వైవిధ్యంగా ఉంటుంది. పాన్ కార్డులోని మొదటి మూడు అక్షరాలు నుంచి వరకు అక్షర శ్రేణితో ఉంటుంది.నాలుగో అక్షరం పాన్ హోల్డర్ రకాన్ని చూపుతుంది, అవి: వ్యక్తి, కంపెనీ, హెచ్‌యూఎఫ్, ఏఓపీ, బీఓఐ, ప్రభుత్వ సంస్థ, కృత్రిమ న్యాయవ్యవస్థ వ్యక్తి, స్థానిక అధికారం, సంస్థ, ట్రస్ట్ వివరాలను తెలుపుతుంది. ఆల్ఫాన్యూమరిక్ ఐడెంటిఫైయర్‌లోని ఐదో అక్షరం హోల్డర్‌కు సంబంధించిన చివరి పేరు లేదా ఎంటిటీ పేరుకు సంబంధించి మొదటి అక్షరాన్ని చెబుతుంది.అక్షరం తర్వాత ఉన్న నాలుగు సంఖ్యలు 0001 నుంచి 9999 వరకు ఉన్న సంఖ్యను తెలుపుతాయి.చివరి అక్షరం అక్షరమాల చెక్ అంకెను స్పష్టం చేస్తుంది. పాన్ కార్డు ధ్రువీకరణ ఇలామీరు ఎన్ఎస్‌డీఎల్ ఈ-గవర్నెన్స్ సర్వీస్ పోర్టల్‌ను సందర్శించడం ద్వారా మీ పాన్ కార్డును ఆన్‌లైన్‌లో ధ్రువీకరించవచ్చు.ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్ వెబ్‌సైట్‌కి వెళ్లాలి.'పాన్ స్థితిని ధ్రువీకరించండి ట్యాబ్‌ను ఎంచుకోవాలి.పేరు, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ వంటి మీ పాన్ వివరాలను నమోదు చేయాలి. ఓటీపీతో ధ్రువీకరించండి, కంటిన్యూ బటన్ ఎంచుకుంటే ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ మీ పాన్ ధ్రువీకరణ పూర్తి అవుతుంది.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి



# మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్. త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే.

ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2025లో భారత్‌లో లాంచ్ కాబోయే కార్ల గురించి కీలక విషయాలను తెలుసుకుందాం.ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రిలీజవ్వబోయే ఈవీ వార్ల గురించి తెలుసుకుందాం. కియా క్లావిస్ ఈవీకియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. టాటా హారియర్ ఈవీ2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి




# మేలు మరిచి విషం చిమ్మింది.. భారతీయుల దెబ్బకు టర్కీ, అజర్‌బైజాన్ విలవిల

"చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది.అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు.టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. చ%దీశీఎఖ్ఘబతీనివఎ% అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హోమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది.పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

## వైసీపీకి మరో బిగ్ షాక్..!

**రాయచోటి:** వైఎస్ఆర్ సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు ఇదివరకే పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బంది ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో 2020 జూలైలో ఎమ్మెల్సీగా జాతీయ ప్రాణం ను గవర్నర్ నామినేట్ చేశారని తెలిసింది. రాయలసీమలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియాఖానం గత కొంతకాలం నుంచి వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారు. ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. తాజాగా జకియా ఖానం సైతం రిజైన్ చేయడంతో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

## నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !

**హైదరాబాద్:** తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ఫ్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హోంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

**హైదరాబాద్:** ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్ధనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్దనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్ధనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది. విచారణ అనంతరం కోర్టు ఆయనకు శిక్ష విధించింది.

# కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!



పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్దానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

# వేములవాడలో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛదంగా బంద్

### వేముల వాడ ఆలయం వివాదంపై బంద్ కు పిలుపు

### అందరితో చర్చించండంటూ మంత్రి దిశానిర్దేశం

**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. పనులు కూడా ప్రారంభించింది. దాదాపు.. రెండెళ్ల వరకు కూడా భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం ఉండదు. అయితే.. పూజాలు, అభిషేకాలు మాత్రం జరుగుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ క్రమంలో రాజన్న ఆలయం డెవ్ లప్ మెంట్ పనుల్ని స్వాగతిస్తునే.. మరోవైపు స్థానిక ప్రజలు, భక్తులు.. రెండెళ్ల పాటు స్వామి వారి దర్శనం కల్పించకుండా ఉండే నిర్ణయంను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇది తమ మనోభావాలకు చెందిన అంశమన్నారు. ఈరోజు వేముల వాడ వ్యాప్తంగా వ్యాపారులు, భక్తులు, స్థానికులు బంద్ ను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేముల వాడలో ఎక్కడికక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందో బస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. వేముల వాడ వివాదంపై తాజాగా...మంత్రి కొండా సురేఖ రియాక్ట్ అయ్యారు. రాజన్న దేవాలయ కమిషనర్, ఈవో ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయం విస్తీర్ణం పెంపుపై అపోహలపై చర్చించారు. కేవలం భక్తుల సౌకర్యం కోసమే.. ఆలయం విస్తీర్ణం పెంపును చేపట్టామని దేవాలయ అధికారులు స్పష్టం చేశారు. ఆలయం విస్తీర్ణంపై ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించి, అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్

**న్యూ ఢిల్లీ:** భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) పదవిని అలంకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి అయిన ఆరవ మరాఠీ వ్యక్తి జస్టిస్ భూషణ్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సీజేఐలుగా పనిచేశారు. అంతేకాదు, నాగ్‌పూర్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మూడో వ్యక్తి జస్టిస్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఎం. హిదయతుల్లా ఈ పదవి చేపట్టారు. నేపథ్యంలో జస్టిన్ బీఆర్ గవాయ్ ప్రయాణం, ఆయన నేపథ్యం, కీలక తీర్పులను ఒకసారి చూద్దాం..మహారాష్ట్రలోని అమరావతి నగరంలో భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న జన్మించారు. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడైన రామకృష్ణ సూర్యభాన్(ఆర్ఎస్) గవాయ్ కుమారుడు. ఆర్ఎస్ గవాయ్ అమరావతి నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీగా కూడా పనిచేశారు. కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన దీక్షభూమి స్మారక కమిటీ అధ్యక్షుడు కూడా. అమరావతిలో భూషణ్ గవాయ్ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ముంబయిలో న్యాయవిద్యను చదివారు. 1985 మార్చి 16న బార్ కౌన్సిల్ సభ్యుడయ్యారు. 1987 వరకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కలిసి పనిచేశారు. గవాయ్ 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర న్యాయవాద వృత్తిని ప్రారంభించి 1990 వరకు స్వతంత్రంగా ప్రాక్టీస్ చేశారు. తరువాత నాగ్‌పూర్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ఆయన న్యాయవాద వృత్తిని కొనసాగించారు.నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లకు, అలాగే అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు . 1992 ఆగస్టు నుంచి 1993 జులై వరకు, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో గవాయ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులను నిర్వహించారు. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు 2000 జనవరి 17న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత, 2005 నవంబర్ 12న బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు గవాయ్. అక్కడ ఆయన అనేక కీలక తీర్పులు





ఇచ్చారు. హైకోర్టు న్యాయమూర్తిగా 14 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు గవాయ్. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధమవుతున్న జస్టిస్ గవాయ్ ఆరు నెలల పాటు ఆ పదవిలో ఉంటారు. 2025 నవంబర్ 23న పదవీ విరమణ చేస్తారు.

#### జస్టిస్ గవాయ్ కీలక తీర్పులు

సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు.నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

#### రాహుల్ గాంధీ కేసు

రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది.


#### తీస్తా సెతల్వాద్, మనీష్ సిసోడియాలకు బెయిల్

జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు.

#### ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కార కేసు

భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.



## నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.



## మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

**కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్**

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచుకోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటుంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకోచ్చింది.



## నాగార్జునతో ఛాన్స్ మిస్..

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జునతో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు తెలుస్తోంది.



## ఎన్టీఆర్-నీల్ సినిమాలో..

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు బాలీవుడ్ తో పాటు ఇటు సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు చెబుతున్నారు.



## బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది.